ఇక ఉద్యమమే...తగ్గేదేలే!



కొండపి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న డాక్టర్ సురేష్



కొండపి: సబ్‌స్టేషన్ సబ్ ఇంజనీర్ హర్దీష్‌కు వినతిపత్రం అందజేస్తున్న డాక్టర్ సురేష్

● నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి సురేష్

సింగరాయకొండ, కొండపి: టీడీపీ కూటమి ప్రభుత్వంపై విద్యుత్ చార్జీల పిడుగులు కురిపిస్తూ పేద ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారని పెంచిన చార్జీలను తగ్గించేవరకు ఉద్యమిస్తామని తగ్గేదేలేదని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి, పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కూటమి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు విద్యుత్ చార్జీల పెంపుపై కొండపి మండల కేంద్రంలోని నిర్వహించిన పోరుబాట కార్యక్రమంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సమయంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచనని తగ్గిస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. పోరుబాటు కార్యక్రమంలో భాగంగా మూడు డిమాండ్లతో అర్జీ ఇవ్వబోతున్నామన్నారు. విద్యుత్ వినియోగదారులపై పెంచిన 15 వేల కోట్ల రూపాయల చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని సూచించారు. నవంబర్ నెలలో రూ. 6 వేల కోట్లు పెంచారని, జనవరి నెలలో మరో రూ. 9 వేల కోట్లు పెంచటానికి రంగం సిద్ధం చేశారని ఆరోపించారు. ఈరోజు వినతిపత్రం ఇవ్వటానికి విద్యుత్ సబ్ స్టేషన్‌కు వస్తే డీఈ, ఏడీఈ, ఏఈ స్థాయి అధికారులు లేరని.. చివరకు సబ్ ఇంజినీర్ స్థాయి అధికారి మాత్రమే ఉన్నారన్నారు. ప్రధానంగా పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, ఎస్సీ ఎస్టీలకు ఇచ్చిన 200 యూనిట్ల సబ్సిడీని కొనసాగించాలని, వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ కనక్షన్‌లు, ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన విద్యుత్ చార్జీలతో ప్రజలు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొండపి ఎస్సీ కాలనీలో నాగేశ్వరరావు అనే అతనికి 190 యూనిట్లు కాలితే 1,100 రూపాయల బిల్లు వచ్చిందని ఇది దుర్మార్గం కాదా అని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికీ ప్రజలను నయవంచన చేయటమేనని ఆరోపించారు. ప్రస్తుతం వర్షాకాలంలో అప్రకటిత విద్యుత్ కోతలు విధిస్తున్నారని రాత్రి 2 గంటలు, 3 గంటలు ఉంటున్నాయని విమర్శించారు. వినియోగదారులకు 30 నుంచి 40 శాతం వరకు అదనంగా బిల్లులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కానీ పచ్చపత్రికలు మాత్రం వైఎస్సార్ సీపీ ప్రభుత్వ నిర్వాకం వల్లే చార్జీల పెంపు అని ఆరోపిస్తున్నాయని ప్రభుత్వం వచ్చి ఆరునెలలు పూర్తయితే ఇంకా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అని అభాండాలు వేపి పబ్బం గుడుపుకునే కార్యక్రమం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. మీరు ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు మీకు అధికారం కట్టబెడితే మీరు మాత్రం హామీలు అమలు చేయకుండా మోసం చేయటమే లక్ష్యంగా పెట్టుకున్నారని దుయ్యబట్టారు. ఇది కేవలం ఆరంభం మాత్రమే రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఇచ్చిన హామీలను అటకెక్కిస్తున్నారని ఆరోపించారు. పేదలకు ఒక్క నగదు బదిలీ పథకం కూడా అమలు చేయలేదన్నారు. పార్టీ శ్రేణులపై కేసులు పెడుతున్నారు, ఆస్తులు ధ్వంసం చేస్తున్నారు. ఫ్లెక్సీలు వేసుకుంటే మంత్రిగారు వచ్చే దారిలో ఆ ఫ్లెక్సీలు ఉంటే తొలగించమని నూతన నిబంధనలు విధిస్తున్నారని విమర్శించారు. అధికారం ఎల్లకాలం ఒకరికే శాశ్వతంగా ఉండదని.. అధికారం, ప్రతిపక్షం తమకు కొత్తకాదని.. పోలీసులు గమనించి నడుచుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ట్రూఅప్ చార్జీలు, ఎఫ్ఎఫ్‌సీఏ చార్జీలు, సర్దుబాటు చార్జీలు అని చెబుతూ చార్జీలు పెంచుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని ఈ చార్జీలు ప్రభుత్వమే భరించాలని సూచించారు. అంతకు ముందు మండల కాంప్లెక్స్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి అక్కడి నుంచి కిలోమీటరు దూరంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు పాదయాత్రగా వెళ్లి సబ్ ఇంజనీర్ హర్దీష్‌కు వినతిపత్రం అందజేశారు. మాజీ పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, వైద్య విభాగం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సుల్తాన్, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు కనపర్తి శేషారెడ్డి, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షుడు పుట్టా వెంకట్రావు, రాష్ట్ర బీసీ విభాగం జోన్-5 ఇన్‌చార్జి, బొట్ల రామారావు, ఎంపీపీ మాధవరావు, జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, పార్టీ మండల అధ్యక్షుడు అరికట్ల కోటిలింగం, బత్తిన మదన మనోహర్, పి. బాలకోటిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు తాటికొండ రామచంద్రరావు, గొట్టిపాటి మురళి, పిల్లి తిరుపతిరెడ్డి, మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఢాకా పిచ్చిరెడ్డి, బొక్కిసం ఉపేంద్ర, బొక్కిసం సుబ్బారావు, మాజీ వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, మాజీ కొండపి ఏఎంసీ చైర్మన్ రావూరి ప్రభావతి, మసనం వెంకట్రావు, షేక్ మహబూబ్ బాషా, పఠాన్ రియాజ్, షేక్ కరీం, షేక్ రహీమ్, పాలూరి శ్రీనివాసులరెడ్డి, షేక్ రహీమ్, సయ్యద్ ఆబిద్ అలీ, రావినూతల అంకయ్య, మాదాల శంకర్, దుంపా అనిల్‌కుమార్‌రెడ్డి, పిన్నిక శ్రీనివాసరావు, సర్పంచ్ కె. పున్నారావు, బోధా రమణారెడ్డి, చింతపల్లి హరిబాబు, కసుకుర్తి నవీన్, సర్పంచ్ భువనగిరి సత్యన్నారాయణ, పంతగాని నరశింహారావు, కాటా మాధవరావు, కుందా చెంచురెడ్డి, కాకి జయపాల్ పాల్గొన్నారు.



కొండపి: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ సురేష్

విచ్చలవిడిగా ఇసుక దోపిడీ



ఇసుక దోపిడీ గురించి వివరిస్తున్న డాక్టర్ సురేష్

కొండపి: నియోజకవర్గంలో ఇసుక దోపిడీకి టీడీపీ నాయకులు తెరదీశారని అధికారులు ఏమి చేయలేక చేష్టలుడిగి చూస్తున్నారని వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆరోపించారు. కొండపిలో శుక్రవారం విద్యుత్ చార్జీల పెంపుపై వైఎస్సార్ సీపీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా మాట్లాడారు. డాక్టర్ సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఎవరు ఇసుక దోపిడీ ప్రజాప్రతినిధులైన, కార్యకర్తలైనా వారిని ఉపేక్షించేది లేదని చెబుతున్నాడని కాని వాస్తవానికి పూర్తి ఆధారాలతో పత్రికల్లో కథనాలు వచ్చినా పట్టించుకోవటం లేదని విమర్శించారు. కూటమి నాయకులు ట్రిప్పర్ల ద్వారా ఇసుక దోపిడీకి యథేచ్ఛగా పాల్పడుతున్నారని అదే సామాన్య మానవుడు సొంత ఇంటికి ట్రాక్టర్ల ద్వారా, బండ్ల ద్వారా ఇసుక తీసుకుని పోతుంటే కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని దుయ్యబట్టారు. సాక్ష్యాధారాలు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామని ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే వారు మాత్రం ఉల్టాపుల్టాగా మీరు వాటాలు అడుగుతున్నారని మరల వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై కేసులు బనాయించే చర్యలు చేస్తున్నారని ఆరోపించారు. మాజీ పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షుడు పుట్టావెంకట్రావు, చుక్కా కిరణ్ కుమార్, కాటా మాధవరావు, పాకనాటి రమణారెడ్డి, పాకనాటి సుబ్బారెడ్డి, కాళహస్తి వెంకారెడ్డి, బిళ్లా కోటేశ్వరరావు, కేశవరపు కృష్ణారెడ్డి, బల్లెల ప్రభాకరరెడ్డి, సర్పంచ్ బల్లెకూర బ్రహ్మయ్య పాల్గొన్నారు.

పంచాయతీలో విచారణ

సింగరాయకొండ: స్థానిక పంచాయతీ కార్యాలయంలో నిధుల దుర్వినియోగంపై శుక్రవారం కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు త్రిసభ్య కమిటీ విచారణ చేపట్టింది. కమిటీ సభ్యులుగా మెప్మా పీడీ టి. రవికుమార్, డీపీఓ కార్యాలయ పరిపాలనాధికారి పి. రాజేంద్రప్రసాద్, జిల్లా ఆడిట్ అధికారి కార్యాలయ సహాయ అసిస్టెంట్ ఆడిట్ అధికారి కొల్లా రమేష్‌బాబు విచారణ చేపట్టారు. శనివారం కూడా కమిటీ విచారణ జరుపుతుందని కార్యాలయ వర్గాలు తెలిపాయి.

విద్యుత్ చార్జీల పెంపు దారుణం



కనిగిరిలో భారీగా తరలి వచ్చిన వైఎస్సార్ సీపీ నాయకులు



ధర్నా నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు, ప్రజలు

కనిగిరి రూరల్: పెంచిన కరెంటు చార్జీలను తగ్గించాలని కోరుతూ.. వైఎస్సార్ సీపీ పోరుబాట నిరసన ర్యాలీ కార్యక్రమం శుక్రవారం కనిగిరి నియోజకవర్గ కేంద్రంలో ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు విద్యుత్ వినియోగదారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా కనిగిరి, పామూరు బస్టాండ్ నుంచి ఎలక్ట్రికల్ డీఈ కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెంచిన చార్జీలను తగ్గించాలని వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కార్యాలయంలో ఎలక్ట్రికల్ ఏఈకి వినతి పత్రం అందజేశారు. అనంతరం మీడియాతో దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలల కాలంలో సుమారు రూ. 15 వేల కోట్ల పైగా విద్యుత్ ద్వారాన్ని ప్రజలపై మోపిందన్నారు. అతి త్వరలో రిజిస్ట్రేషన్ చార్జీలను సైతం పెంచబోతున్నామని కూటమి ప్రభుత్వం తెలిపిందన్నారు. ప్రజలపై భారం మోపి ప్రభుత్వాన్ని నడపడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పెంచిన చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని.. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తామని ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం మర్చిపోయిందని ఎద్దేవా చేశారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం డైవర్ట్ పాలిటిక్స్ మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి, కనిగిరి జెడ్పీటీసీ కస్తూరి రెడ్డి, మాజీ పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, కనిగిరి నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ చింతగుంట్ల సాల్మన్ రాజ్ , పామూరు మండల పార్టీ అధ్యక్షుడు హుస్సేన్ రెడ్డి, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయ్ భాస్కర్ రెడ్డి, పీసీ పల్లి జెడ్పీటీసీ లక్ష్మీకాంతం, ఓకే రెడ్డి, కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం, కనిగిరి వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు పులి శాంతి, రాచపూడి మాణిక్యరావు, పామూరు జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వెలిగండ్ల మండల పార్టీ అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి, సీఎస్ పురం మండల పార్టీ అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, వెలిగండ్ల మండలం నాయకులు పల్నాటి భాస్కర్ రెడ్డి,, మాజీ సింగిల్ విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, సీఎస్‌పురం నాయకులు మేకల బాలు, దేవరాజు, ఎంపీటీసీ పెద్దన్న, హెచ్‌ఎం పాడు మండలం పార్టీ అధ్యక్షుడు యక్కంటి శ్రీనివాసులు రెడ్డి, హనుమంతునిపాడు మండల సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి, గురు ప్రసాద్, కనిగిరి మాజీ సొసైటీ బ్యాంక్ చైర్మన్ సూరసాని మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు గోవర్దన్ రెడ్డి, రసూల్ డాక్టర్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ బుజ్జి, మున్సిపల్ కౌన్సిలర్ తమ్మినేని సుజాత శ్రీరామ్ రెడ్డి, మైనారిటీ నాయకులు జిలానీ, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళా నాయకులు నాగమణి నాగూర్పి భారతి పాల్గొన్నారు.

పోరుబాటకు తరలిన నేతలు

హనుమంతునిపాడు: విద్యుత్ చార్జీల దోపిడీపై కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు శుక్రవారం కనిగిరికి భారీగా తరవెళ్లారు. విద్యుత్ చార్జీలు పెంచమని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు ప్రభుత్వం మాట తప్పి భారీగా విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల పై భారం మోపారని నిరసనలు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల రైతు సంఘం అధ్యక్షులు శ్యామల సాంబిరెడ్డి, యూత్ అధ్యక్షుడు, దాసరిపల్లి సర్పంచ్ భవనం క్రిష్టారెడ్డి, మండల సర్పంచ్ సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్ రెడ్డి, ఎంపీటీసీలు తానిగుండాల తిరుపతరెడ్డి, రాజు, బెంజి, నారాయణస్వామి, నాయకులు ఆదినారాయణరెడ్డి, ఏరువ వెంకటరెడ్డి, కె. వెంకటకాశయ్య, బి. నరసింహులు, కాటంరాజు, పి.శ్రీనివాసుల రెడ్డి, షేక్ మౌలాలి, తిరుపతయ్య, కొటపాటి మోహన్‌రెడ్డి, ముసలయ్య ఉన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

మర్రిపూడి: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కె. సుందరరామయ్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జరుగు ఈ సమావేశానికి మండలంలోని మండలంలోని ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు హాజరౌతారన్నారు. అన్నిశాఖల అధికారులు తమ నివేదికలతో హాజరుకావాలని కోరారు.

సంస్కరణల కర్త మన్మోహన్ సింగ్



మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న డాక్టర్ సురేష్

సింగరాయకొండ: భారత ఆర్థిక వ్యవస్థకు దిశానిర్దేశం చేసి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఆర్థిక వేత్త, మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ అని వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కొనియాడారు. స్థానిక వైఎస్సార్ సీపీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మసనం వెంకట్రావు, చుక్కా కిరణ్‌కుమార్, పఠాన్ రియాజ్, చొప్పర శివ, చింతపల్లి హరిబాబు, చొప్పర కిరణ్, షేక్ అల్లా పాల్గొన్నారు.

619 హెక్టార్లలో పంట నష్టం

పామూరు: తుఫాన్‌తోపాటు ఇటీవల కురుస్తున్న వర్షాలకు కనిగిరి నియోజకవర్గంలో 2619 హెక్టార్లలో పంటలకు నష్టం వాటిల్లింది. దీనిపై నివేదికను జిల్లా అధికారులకు పంపినట్లు కనిగిరి ఏఈడీఓ ఎ.వెంకట రమణ పేర్కొన్నారు. పామూరు మండలంలో పంటలు దెబ్బతిన్న ప్రాంతాలను శుక్రవారం జేడీఏ ఎస్.శ్రీనివాసరావు ఏడీఏ ఎ.వెంకటరమణ, స్థానిక ఏఓలతో కలిసి పరిశీలించారు. వగ్గంపల్లె గ్రామంలో శనగలు పంపిణీ చేశారు. సీఎస్‌పురం మండలంలోని నల్లమడుగుల, కోవిలంపాడు గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను ఏఓ బి.సంపత్‌కుమార్ పరిశీలించారు.

రోడ్డు విస్తరణలో పేదల ఇళ్లు తొలగింపు

హనుమంతునిపాడు: మండలంలో జరుగుతున్న కంభం కనిగిరి రహదారి డబుల్ రోడ్డు పనులు స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శుక్రవారం పరిశీలించారు. రోడ్డు పక్కన ఉన్న గృహాలను తొలగిస్తుండటంతో తమ పరిస్థితి ఏంటని హనుమంతునిపాడు ఎస్సీ కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆయన మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వం స్థలం ఇప్పిస్తామంటూ ఈ మేరకు రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

వీల్ చైర్ అందజేత

కొండపి: మండలంలోని పోలిరెడ్డి గ్రామానికి చెందిన నల్లపు వెంకట్రావు అదే గ్రామంలో ఎలక్ట్రికల్ వర్క్ చేస్తూ విద్యుత్ షాక్ తగిలి సంవత్సరం నాలుగు నెలల నుంచి మంచంలోనే జీవిస్తున్నాడు. విషయం తెలుసుకున్న ఫ్రెండ్స్ ఫౌండేషన్ వారు శుక్రవారం వీల్ చైర్.. రెండు నెలలకు సరిపడా సరుకులను ఎంపీడీఓ రామాంజనేయులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందజేశారు. ఎంపీడీఓ రామాంజనేయులు 15000 రూపాయలు పింఛన్ అందే విధంగా చూస్తాను అని హామీ ఇచ్చారు. ఏవో రామకృష్ణ పాల్గొన్నారు.

వ్యక్తికి తీవ్ర గాయాలు

పొన్నలూరు: ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తిని మినీ లారీ వెనుక నుంచి ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. నాగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన నేలపాటి నరసింహారావు ముత్తరాసుపాలెం సమీపంలోని నూతనంగా నిర్మిస్తున్న మిర్చి యార్డు దగ్గర వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం తన ద్విచక్ర వాహనంపై విధులకు వెళ్తుండగా ఓవీ రోడ్డుపై వెనుక నుంచి వచ్చిన మినీ లారీ ఢీకొట్టి వెళ్లింది. తలకు తీవ్ర గాయం కావడంతో కందుకూరు వైద్యశాలకు తరలించారు.